హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)


కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచి- తంగా పంపిణీ చేయవచ్చు.



హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.


©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాల-లో "బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
    - పిల్లల వయస్సు
    - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
    - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
    - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
    - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము . . . . . . . . . . . . . . . 1
2. యెరికో పట్టణము కూలిపోవుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 3

# అధ్యాయము 1: Series 5: యెహోషువ, సమూయేలును గూర్చిన పరిచయము

ఈ భాగము దాదాపు ఆరు వందల సంవత్సరముల కాలాన్ని గురించి వ్రాయబడింది. ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశమైన కనాను లో ప్రవేశించిన క్రీస్తు పూర్వము 1400 నుండి సమూయేలు న్యాయాధిపతిగా నియమించబడిన క్రీ.పూ. 1100 వరకు ఈ పాఠాలలో వివరించబడింది.

మొదటి భాగములో యెహోషువ కనాను దేశమును స్వాధీనం చేసుకున్న విషయాలు వ్రాయబడ్డాయి. యెహోషువ ఐగుప్తు చెరలో జన్మించాడు. మోషేకు పరిచారకుడుగా శిక్షణ పొందాడు. ఇశ్రాయేలీయులను వాగ్దాన భూమికి నడిపిస్తున్న మోషేకు వారసుడిగా దేవుడు యెహోషువను నియమించాడు.

యెహోషువ క్రీస్తుకు మాదిరిగా ఉన్నాడు. గ్రీకు భాషలో యేసు అనే పేరుకు రక్షకుడు అని అర్థము. యెహోషువ అనే పేరుకు కూడా అదే అర్థం ఉంది. యెహోషువ ప్రభువును కుటుంబంతో కలిసి సేవించాలని నిర్ణయించుకున్నాడు. చివరి వరకు ప్రభువు పట్ల విశ్వాసము, నమ్మకము, ధైర్యంతో జీవించాడు. విశ్వాసముతో కనాను దేశమును జయించి దేవుని ప్రజలను వాగ్దాన భూమికి నడిపించాడు. రాహాబు కిటికీ ద్వారమునకు కట్టిన ఎర్రని దారము ఆమెను ఆమె కుటుంబాన్ని రక్షించినట్లు యేసు ప్రభువు రక్తము మానవజాతిని వారి పాపములనుండి రక్షించగలదు . యెహోషువ చనిపోవడానికి ముందు ప్రభువును వెంబడించకపోతే కలిగే పరిణామాలు గురించి వారికి వివరించాడు.

దాదాపు 350 సంవత్సరముల పాటు నడిపించిన న్యాయాధిపతులను గురించి తరువాత భాగములో వ్రాయబడింది. న్యాయాధిపతి అంటే విమోచించు వాడు లేదా రక్షించువాడు అని అర్థము. న్యాయాధిపతులు తమ ప్రజలను రక్షించే వారు గనుక క్రీస్తుకు గుర్తుగా ఉన్నారు. సమూయేలు ఇశ్రాయేలీయుల చివరి న్యాయాధిపతి. సమూయేలు ఇశ్రాయేలీయులకు యాజకుడు,ప్రవక్తగా కూడా ఉన్నాడు.

యెహోషువ, మిగిలిన నాయకులు మరణించిన తర్వాత ఇశ్రాయేలీయులు దేవుని విషయములలో వెనుకబడి పోవడం మొదలైంది. వారు తమకు ఇష్టం వచ్చినట్లు జీవించటం మొదలు పెట్టారు అని బైబిల్ గ్రంథం చెబుతుంది. వారు ప్రభువును నిర్లక్ష్య పెట్టి, తాము నివసించే ప్రాంతపు జనుల దేవతలను ఆరాధించటం మొదలు పెట్టారు.ప్రభువు వారి చర్యల వలన కోపముతో నిండినవాడై శత్రువులు వారి మీదికి వచ్చునట్లు చేసాడు. వారి శ్రమలలో, కష్టాలలో దుఃఖముతో మొర పెట్టినప్పుడు వారిని రక్షించడానికి దేవుడు న్యాయాధిపతులను పంపించేవాడు. ఆ సమయములో వారు కొన్ని రోజులు దేవునికి ఇష్టమైన వారుగా జీవించేవారు గాని తిరిగి దేవునికి దూరమైపోయేవారు. వారు పాపముతో జీవిస్తున్నప్పటికి, దేవుడు వారిని ఎంతో దయతో కాపాడాడు.

సమూయేలు న్యాయాధిపతిగా ఉన్నప్పుడు తమను పరి పాలించడానికి ఒక రాజు కావాలి అని ఇశ్రాయేలీయులు అడిగారు. అది దేవుని దృష్టికి ఇష్టముగా లేనప్పటికి, వారి కోరికను తీర్చాడు .

ఈ పాఠాలు మనకు ఎన్నో దేవుని ఆజ్ఞలను వివరిస్తాయి. 2,4,9,10 పాఠాలలో దేవుడు ఎటువంటివాడు. అనే విషయాన్ని చూడవచ్చు. ఆయన ఎంత శక్తి మంతుడు అని గ్రహించవచ్చు. దేవుడు ఎంతో దయ కలిగి న్యాయాధిపతుల ద్వారా ఇశ్రాయేలీయులను కాపాడటం 3.4,8-12 పాఠాలలో చూడవచ్చు. ప్రభువు ఎంతో దయను, శక్తిని వారికి కనపరచినప్పటికీ మానవ హృద యాలు ఎంతో తిరుగుబాటు స్వభావంతో నిండి ఉంటాయి అనే విషయాన్ని గమనించవచ్చు. మానవ హృదయం లోని చెడుతనము తుడిచివేయదానికి దేవునికి రక్షకుని పంపించడం ఒకటే మార్గం.

ప్రభువైన యేసుని మనము రక్షకునిగా అంగీకరించినప్పుడు, ఆయన మన హృదయలలో ఉండి పాపము చేయకుండా మనలను ఆపగలడు .

మనము ఈ సత్యాలను ధ్యానించి విశ్వసించి పిల్లలకు బోధించినప్పుడు వారి హృదయాలను దేవుడు తప్పక మారుస్తా-డు. దేవుడు యెహోషువ తో- నిబ్బరము గలిగి ధైర్యముగా నుండుము దిగులు పడకుము జడియకుము నీవు నడుచు మార్గమంతటిలో నీ ప్రభువు నీకు తోడై యుండును అని ధైర్యపరిచాడు యెహోషువ 1:9.

# అధ్యాయము 2:   యెరికో పట్టణము కూలిపోవుట

యెహోషువ 5:13-6:27;హెబ్రీ 11:30,31

**ఉద్దేశము**: నాశనము నుండి తప్పించు కొను మార్గము ఒక్కటే అని బోధించుట.

**ముఖ్యాంశము**: మీరు క్రొత్త స్కూల్ లో చేరుతున్నారు అనుకొందాము. మీకు అప్పటి వరకు ఆ స్కూల్ గురించి ఏమీ తెలియదు. అందరూ క్రొత్తవారు! అప్పుడు మీకు ఎలా అనిపిస్తుంది? చాలా భయంగా ఉంటుంది కానీ ఆ రోజే మీ పాత స్నేహితుడు ఫోన్ చేసి తాను కూడా ఆ స్కూల్ లోనే మీ క్లాస్ లోనే చదువుతున్నాను అని చెప్పాడు అనుకుందాము. అంతేకాకుండా ఏమీ భయపడవద్దని, స్కూల్ లో అందరినీ పరిచయం చేసి అన్ని విషయాలు చూసుకుంటాను అని మీకు చెప్తే ఎలా ఉంటుంది? మీ భయాలన్నీ తొలగిపోతాయి. మీకు తోడుగా ఒక స్నేహితుడు ఉన్నాడు గనుక స్కూల్ కి వెళ్ళటానికి అంతవరకు ఉన్న భయము తొలగిపోయి ధైర్యం వస్తుంది కదూ!

యెహోషువ క్రొత్తగా ఏర్పరచబడిన నాయకుడు గనుక కనాను దేశమును స్వాధీనపరచు కోవడానికి ముందు భయపడ్డాడు కానీ ఆ పరిస్థితులలో తోడుగా ఉంటూ తనతో పాటు ఆ యుద్ధములలో పాల్గొంటాను అని ఒకరు ఎంతో ధైర్యం చెప్పారు.

**గతవారము**: ఎండిన నేల మీద నడిచినట్లు ఇశ్రాయేలీయులు యొర్దాను నదిని దాటి దేవుడు వాగ్దానం చేసిన కనాను దేశములోనికి ప్రవేశించారు. అక్కడ నివసించడానికి ముందుగా వారు ఆ ప్రాంతములను జయించి స్వాధీనపరచుకొని వలసి ఉంది. యెరికో పట్టణమును వేగు చూచుటకు యెహోషువ ఇద్దరు వేగుల వారిని పంపినట్లు మనము చూసాము. రాజు వారిని బంధించి చంపకుండునట్లు వారిని దాచిపెట్టిన స్త్రీ ఎవరు?

వారికి చేసిన ఉపకారములకు ప్రతిఫలంగా ఆ వేగులవారు రాహేలుకు చేసిన వాగ్దానం ఏమిటి? ఆమె కుటుంబం క్షేమముగా ఉండుటకు వారు చేయవలసిన పని ఏమిటి? ఆమె తన ఇంటి కిటికి ద్వారమునకు దారం కట్టి దానిని క్రిందకు వేయాలి. ఇశ్రాయేలీయులు యెరికోను నాశనము చేయుటకు వచ్చినప్పుడు ఆ దారము చూచి రాహేలు కుటుంబమును నాశనం చేయకుండా కాపాడుతారు.

**యెరికో పట్టణము**: ఇశ్రాయేలీయులు తమకు కలిగిన సమస్తము తీసికొని యొర్దాను నదికి, యెరికో పట్టణమునకు మధ్య గిల్గాలు అనే ప్రాంతంలో దిగారు. వారికి యెరికో పట్టణం చాలా కిలోమీటర్ల దూరంలో ఉంది. కాని తాము చేయించవలసిన మొదటి పట్టణం అని వారికి తెలుసు. యెరికో పట్టణపు ప్రాకారము ఎత్తుగా, ఎంతో గట్టిగా ఉండేది. దాని చుట్టూ గట్టి తలుపులతో పట్టణము శత్రువులు రావడానికి వీలు లేకుండా మూయబడి ఉండేది. ఎంత గొప్ప సైన్యము అయినప్పటికి ప్రాకారములు దాటి యెరికో పట్టణము లోపల ప్రవేశించడం అసాధ్యమైన పనిగా ఉండేది.

యెరికో పట్టణమును వేగు జూచి వచ్చినవారు - “దేవుడు ఎర్ర సముద్రమును పాయలుగా చేసి ఇశ్రాయేలీయులను నడిపించిన గొప్ప కార్యము యెరికో పట్టణస్తులకు వినబడింది కనుక యెరికో ప్రజలు భయంతో ఉన్నారు” అని చెప్పారు. వారు ఎంతో భయపడి నప్పటికి రాహాబు వలె జీవముగల దేవుని యందు విశ్వాసము లేదు. ఒకవేళ వారు దేవుని విశ్వసించి నట్లయితే రాహాబు వలె నాశనం కాకుండా తప్పించుకుని ఉండేవారు. కనాను దేశం ఎంతో క్రూరమైన పనులు చేస్తూ దేవునికి ఎంతగానో కోపం తెప్పించే వారు. దేవుడు యెహోషువ నాయకత్వములో ఇశ్రాయేలీయుల ద్వారా యెరికో పట్టణమును నాశనము చేయబోతున్నాడు.

**యెహోషువ ప్రభువును కలుసుకొనుట**: యెహోషువ యెరికో ప్రాంతమును చూచుటకు వెళ్ళాడు. అంత గొప్ప పట్టణమును ఎలా జయించ గలము అని యెహోషువ భయపడి ఉండవచ్చు. దేవుడు తమతో ఉంటాడు అని యెహోషువ విశ్వసించాడు కానీ ఆ పట్టణమును ఏ విధముగా స్వాధీనపరచుకొనగలము అని భయపడ సాగాడు. యెహోషువ తన కన్నులెత్తి చూచినప్పుడు దూసిన కత్తిని చేతిలో పట్టుకొని ఉన్న ఒక వ్యక్తి కనిపించాడు. అప్పుడు యెహోషువ ఆ వ్యక్తి దగ్గరకు వెళ్లి - “నీవు మా పక్షముగా ఉన్నవాడవా, మా విరోధుల పక్షముగా ఉన్న వాడవా”? అని ప్రశ్నించాడు. అందుకు అతడు - “కాదు ప్రభువు సేనాధిపతిగా నేను వచ్చి ఉన్నాను” అని చెప్పాడు. తమ శత్రువులపై ఇశ్రాయేలీ-

యులు చేయబోవు యుద్ధమునకు సేనాధిపతిగా ఉండబో తున్నాను అని అతడు చెప్పాడు. యెరికో వారితో ఆ వ్యక్తి యుద్ధము చేయబోతున్నాడు అని యెహోషువ విన్నాడు. తనతో మాట్లాడినది ప్రభువే అని యెహోషువ గుర్తించాడు కనుక తాను కాదు గాని తమ పక్షముగా యుద్ధము చేయబోతున్నది దేవుడే అని యెహోషువ గ్రహించాడు. జరుగబోవు యుద్ధము గురించి దేవుడు యెహోషువకు సూచనలు ఇవ్వబోతున్నాడు. యెహోషువ లోని భయం అంతా మాయమై-పోయి ఉండవచ్చు. అన్నింటిని ప్రభువు తన స్వాధీనంలో ఉంచుకున్నాడు గనుక తాను భయపడవలసిన అవసరం లేదు అని యెహోషువ గ్రహించాడు. యెహోషువ నేలమీద సాగిలపడి ఆ వ్యక్తికి నమస్కారం చేశాడు. యెహోషువ తాను మానవుడని గుర్తించి ఎంతగానో తగ్గించుకొని విధేయత చూపించాడు.

**పట్టణపు ప్రాకారము చుట్టు తిరుగుట**: యెరికో పట్టణమును స్వాధీనపరచుకొనుటకు చేయవలసిన దానిని ప్రభు-వు యెహోషువకు వివరించాడు. ఇశ్రాయేలీయులు యుద్ధ సన్నద్ధులై ప్రతిరోజు ఒక్కసారి పట్టణ ప్రాకారము చుట్టూ తిరగాలి. ఆ విధముగా ఆరు దినములు తిరిగిన తరువాత ఏడవ దినమున ఏడుమారులు తిరిగిన తరువాత యెరి-కో పట్టణపు గోడలు కూలుతాయి అని ప్రభువు చెప్పాడు. యెహోషువ, ఇశ్రాయేలీయులు ప్రభువు చెప్పిన మాటలు విశ్వసించి ఆ విధముగా చేయుటకు సిద్ధపడ్డారు (హెబ్రీ 11:30)

యాజకులను నిబంధన మందసము ఎత్తికొని మోయుమని యెహోషువ చెప్పాడు. యొర్దాను నది దాటు సమయములో కూడా యాజకులు ముందుగా నిబంధన మందసము తీసుకొని నదిలో నిలువబడాలి అని దేవుడు ఆజ్ఞాపించాడు కదా! ఏడుగురు యాజకులు ఏడు పొట్టేలు కొమ్ము బూరలను ఊదుచు నిబంధన మందసమునకు ముందుగా నడవాలి. సైనికులు బూరలను ఊదుచున్న యాజకులకు ముందుగా నడిచారు. మందసము వెంట కూడా మరి కొందరు యో-ధులు ఉన్నారు. గొప్ప సమూహముగా వారు సాగారు - మొదట యోధులు, బూరలను ఊదు యాజకులు నిబంధన మందసము మోయు యాజకులు, మరల యోధులు చివరగా ప్రజలు. ఈ క్రమములో వారు సాగి పోవునట్లు దేవుడు ఆజ్ఞాపించాడు. ఆరు దినములు పట్టణం చుట్టూ తిరుగు చున్నప్పుడు నిశ్శబ్దముగా ఉండాలి అని యెహోషువ వారికి ఆజ్ఞాపించాడు. ఆ విధముగా ఆరు దినములు పట్టణము చుట్టు ఒకమారు తిరిగిన తరువాత వారు తమ పాళెమునకు వచ్చి గుడారములలో ఉండేవారు.

**యెరికో గోడలు కూలి పోవుట**: ఏడవ దినమున వారు ఉదయమున చీకటితోనే లేచి పట్టణము చుట్టూ తిరుగుటకు మొదలుపెట్టారు. కాని ఆరోజు ఒకసారి కాదు గాని ఏడు సార్లు తిరుగునట్లు దేవుడు ఆజ్ఞా పించాడు. ఏడవమారు యాజకులు బూరలు ఊదాగా యెహోషువ జనులకు - "కేకలు వేయుడి ప్రభువు ఈ పట్టణమును మీకు అప్పగించు-చున్నాడు" అని ఆజ్ఞాపించాడు. ప్రజలు గొప్ప శబ్దముతో కేకలు వేశారు. అప్పుడు ఏమి జరిగింది అనుకుంటున్నారు? యెరికో పట్టణపు ప్రాకారము కూలిపోయింది. ఇశ్రాయేలీయులు వేసిన కేకలు వలన ప్రకారము కూలిపోయిందా? కాదు గదా! దేవుని అద్భుతమైన శక్తి ఆ ప్రాకారమును కూల్చి వేసింది. యెరికో గోడలు కూలిపోతాయి అని దేవుడు చెప్పిన మాటలను యెహోషువ ఇశ్రాయేలీయులు విశ్వసించారు కాని ఇప్పుడు కనులారా చూశారు. దేవుడు ఎంతో శక్తిమంతుడు గనుక ఏదైనా చేయగల సమర్థుడు, సృష్టి కర్త గనుక సమస్తము తన ఆధీనంలో ఉంచుకొనగలడు.

**రాహాబు తప్పించబడుట**: యెరికో ప్రాకారము కూలిన వెంటనే ప్రజలందరు ప్రాకారము ఎక్కి పట్టణమును పట్టు-కున్నారు . వారు పురుషులను, స్త్రీలను చిన్న వారిని పెద్దవారిని పశువులను సమస్తాన్ని కత్తితో చంపేశారు. ఒక్క కుటుంబం మాత్రమే అక్కడ తప్పించుకొనగలిగింది. ఆ కుటుంబం ఎవరిది? అవును రాహాబుది. వేగులవారు ప్ర-మాణము చేసినట్లు రాహాబు తన ఇంటి కిటికి ద్వారమునకు ఎర్రని దారం కట్టి ఉంచింది. యెరికో పట్టణపు ప్రాకార మంతయు కూలి నప్పటికి రాహాబు ఇల్లు ఉన్న చోట మాత్రమే ప్రాకారము కూలి పోలేదు. యెహోషువ రాహాబు ఇంటికి వెళ్లి ఆమెను, ఆమె కుటుంబమును వెలుపలికి తీసుకొని వచ్చునట్లు ఆ ఇద్దరి వేగుల వారికి ఆజ్ఞా పించాడు. వారు రాహాబును, ఆమె కుటుంబపు వారిని వెలుపలకు తీసికొని వచ్చి తమ పాళెములో క్షేమముగా ఉంచారు. దేవుడు ఆజ్ఞాపించిన విధముగా వెండిని, బంగారును, ఇత్తడి పాత్రలను, ఇనుప పాత్రలను మాత్రమే ఉంచి ఆ పట్టణమును దానిలోని సమస్తాన్ని అగ్నితో కాల్చివేశారు. తరువాత యెరికో పట్టణమును ఎన్నడూ ఎవరూ కట్టించ కూడదు అని దేవుడు వారికి ఆజ్ఞాపించాడు.

**సందేశము**: యెరికో ప్రాకారము కూలిపోతుంది అని దేవుడు చెప్పిన మాటలను ఇశ్రాయేలీయులు నమ్మారు. దానినే

విశ్వాసము అంటారు (హెబ్రీ 11: 30). దేవుని మాటలు అన్నింటిని విశ్వసించాలి అని దేవుడు మనలను కోరుకుంటున్నాడు. ఈరోజు చాలా ముఖ్యమైన విషయాన్ని నేర్చుకోబోతున్నాము.

రాహాబు చెడుతనము జరిగించిన స్త్రీ అయిప్పటికి, జీవము గల దేవుని గురించి తెలిసిన వెంటనే విశ్వాసముంచింది. రాహాబు తన జీవితమును మార్చుకుని దేవుని మార్గములయందు నడచుటకు ఇష్టపడింది. వేగులవారు ఇద్దరిని దాచిపెట్టి, దేవుడు వారికి తప్పక విజయము కలుగ జేస్తాడు అని నమ్మింది (హెబ్రీ 11:31). ఎర్రని దారము తన ఇంటి కిటికీ కి కట్టి, వేగులవారు ప్రమాణము చేసినట్లుగా ఆ నాశనం నుండి తనను తన కుటుంబమును కాపాడుకొన గలిగింది. రాహాబు దేవుని యందు విశ్వాసముంచుట ద్వారా యెరికో పట్టణమునకు కలిగిన నాశనము నుండి తప్పించుకొన గలిగింది.

**అన్వయింపు**:


మనము కూడా రాహాబు వలె చెడుతనము తో నిండిన హృదయలు గల వారమే. మన పొరపాట్లు వేరుగా ఉండవచ్చు. ఎన్నోసార్లు అల్లరి పనులు చేస్తూ దేవునికి అవిధేయత చూపిస్తుంటాము. మనలో ఈర్ష్య, ద్వేషము, స్వార్ధము, అహంకారము ఇలా ఎన్నో చెడు గుణాలు ఉంటాయి. మనము కొన్ని సార్లు అబద్ధాలు చెప్తుంటాము. చిన్న చిన్న దొంగ పనులు చేస్తుంటాము. ప్రభువైన యేసు మరల ఒక దినము వచ్చి అందరికి వారి క్రియల చొప్పున తీర్పు తీర్చి భూమిని అగ్నితో కాల్చి వేస్తాడు అని బైబిల్ లో వ్రాయబడింది ( 2 పేతురు 3:10). ప్రభువైన యేసు నందు విశ్వాసముంచిన వారు మాత్రమే ఆ ఉగ్రతను తీర్పును తప్పించుకొన గలరు. రాహాబు వలె ఎర్రని దారమును మన కిటికీ కి కట్టనవసరం లేదు కాని, దేవుని వాగ్దానములు విశ్వసించాలి. ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము అప్పుడు నీవు రక్షింపబడుదువు అని బైబిల్ లో స్పష్టంగా ఉంది. మన పాపములను క్షమించి, మన జీవితాన్ని మార్చమని దేవునికి ప్రార్ధించాలి. యేసును ప్రేమించి మన జీవితాలలో ఆయనకు మొదటి స్థానం ఇచ్చినప్పుడు మనము క్షేమముగా ఉండగలము. అప్పుడు దేవుని తీర్పు ను గూర్చిన భయము మనలో ఉండదు.

యెరికో పట్టణపు వారు తమకు గల ఎత్తయిన ప్రాకారములు, దేవతలను బట్టి ఎంతో ధైర్యంగా ఉండి ఉండవచ్చు. కాని వారు నశించి పోయారు. దేవుని వాగ్దానముల యందు విశ్వాసముంచిన రాహాబు తన కుటుంబమును కూడా రక్షించు కొనగలిగింది. పరలోకమునకు మార్గము ఒక్కటే అని బైబిల్ బోధిస్తుంది. మనము చేసే మంచి పనులు మనలను కాపాడలేవు. యేసు నందు విశ్వాసముంచుట ద్వారా మాత్రమే మనము నాశనము కాకుండా తప్పించుకొన గలము.

**కంఠతవాక్యము**: యేసు నామముననే మనము రక్షణ పొందవలెను గాని మరి ఏ నామమున రక్షణ పొందలేము. (అ.కార్య. 4:12)


# యెరికో యొక్క పతనం

**ఇశ్రాయేలీయులు యెరికో చుట్టూ ఏడుసార్లు నడిచారు ......**




# యెరికో యొక్క పతనం

**ఇశ్రాయేలీయులు యెరికో చుట్టూ ఏడుసార్లు నడిచారు ......**




# యెరికో యొక్క పతనం



రాహాబు ఇల్లు

ఈ చుక్కల గీత వెంట ముందు పక్కకు మడవండి



# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప | రి | శు | ద్ధ | ర | బూ | ర | లు | ఆ | ధ | ని | య | ఘ | య | భి |
| ప | ఆ | బం | గా | ర | ము | ప | శ | భి | నా | బం | ఘ | ర | ర | ఛ |
| ప | ఛ | త | త | ఢ | ఆ | ఏ | పిం | పా | గా | ధ | ఏ | ఆ | ఏ | భి |
| ఆ | వి | ఘ | య | ప | ఏ | డ | ప | ద | ర | న | ఢ | ఆ | భ | భ |
| యె | శ్వా | యా | శా | ప | ము | వ | బ | ర | ము | ఆ | ర | ర | ర | భి |
| రి | స | జ | ఢ | క | త్తి | ది | డి | క్ష | ఘ | య | ఇ | త్త | డి | భ |
| కో | ము | కు | భ | గొ | భి | న | న | లు | నా | శ | న | ము | య | ప |
| భ | య | లు | ఆ | ర్రె | భి | ము | ది | ఇ | ను | ము | కే | ఢ | ఛ | య |
| శ | ఏ | భి | ప | కొ | సే | నా | ధి | ప | తి | ఆ | క | భి | ఆ | ఢ |
| భ | డు | త | బు | మ్ము | ఏ | త | ర | హె | వెం | డి | ఏ | ప | ఘ | భ |
| త | మా | ప | శ | లు | త | ప్రా | య | బ్రీ | ఏ | య | ఢ | ప | భి | భ |
| బు | రు | బు | ఢ | భి | ప | కా | ఆ | యు | శ | ఘ | ర | ప | త | య |
| శ | లు | ప | ఘ | ఏ | ఢ | ర | భ | లు | ఆ | ర | ఛ | శ | బు | త |
| ప | బు | య | ర | య | భి | ము | ప | య | ఘ | ఆ | త | త | ఛ | ఏ |
| ర | య | త | ర | ఏ | ఆ | త | శ | బు | ఢ | ర | ఘ | య | భి | బు |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. యెరికో
2. సేనాధిపతి
3. కత్తి
4. పాదరక్షలు
5. పరిశుద్ధ
6. బూరలు
7. గొర్రెకొమ్ములు
8. నిబంధన
9. యాజకులు
10. ప్రాకారము
11. కేక
12. శపింపబడినది
13. వెండి
14. బంగారము
15. ఇత్తడి
16. ఇనుము
17. ధనాగారము
18. శాపము
19. నాశనము
20. విశ్వాసము
21. హెబ్రీయులు
22. ఏడవదినము
23. ఏడుమారులు